అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 218 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ బుధవారం 04 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# ఖమ్మంలో గులాబీ నేతలపై దాడి..

# ఎవరు చేశారంటే?



**అక్షరవిజేత హైదరాబాద్ :** భారీ వర్షాలతో విరుచుకుపడిన వరదలతో ఖమ్మం నగరం ఎంతటి నష్టానికి గురైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రెండు రోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో ఉండి.. సహాయక చర్యల్ని స్వయంగా పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఈ రోజు (మంగళవారం) ఖమ్మం నగరంలోని బొక్కలగడ్డలోని బాధితుల్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ నేతల టీం చేరుకుంది. ఇందులో మాజీ మంత్రులు హరీశ్ రావు.. పువ్వాడ అజయ్.. సబితా ఇంద్రారెడ్డి.. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావులు ఉన్నారు. వీరి వెంట బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా ఉన్నారు.

బీఆర్ఎస్ నేతలు.. కార్యకర్తలతో బొక్కలగడ్డకు చేరుకోగా.. అప్పటికే అక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. దీంతో.. గులాబీ శ్రేణులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనికి స్పందనగా బీఆర్ఎస్ కార్యకర్తలు తిరిగి నినాదాలు చేశారు. దీంతో.. ఇరు పార్టీల కార్యకర్తల మధ్య నినాదాలు అంతకంతకూ పెరిగి చివరకు గొడవకు తెర తీసింది. దీంతో.. ఇరు వర్గాల మధ్య రాళ్లదాడి చోటుచేసుకుంది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రికత్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

ఇదిలా ఉండగా మంచికంటి నగర్ లో మాజీ మంత్రులు పర్యటిస్తున్న వేళ వారిపై దాడి జరిగింది. మాజీ మంత్రులు పువ్వాడ.. హరీశ్.. సబిత, మాజీ ఎంపీ నామా ప్రయాణిస్తున్న కారుపై కాంగ్రెస్ కార్యకర్తలు విసిరిన రాళ్లతో కారు ధ్వంసమైంది. ఈ ఘటనలో నేతలకు ఎలాంటి గాయాలు కాలేదు. కాంగ్రెస్ కార్యకర్తల దాడిని బీఆర్ఎస్ నేతలు ఖండించారు. వరద బాధితుల్ని పరామర్శించేందుకు వస్తే ఇలా దాడులు చేస్తారా? అంటూ మండపడ్డారు. ఈ దాడిపై ముఖ్యమంత్రి రేవంత్ ఎలా రియాక్టు అవుతారు? అని హరీశ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలపై రాళ్ల దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు అడ్డుకోలేదని.. ప్రేక్షక పాత్ర వహించారంటూ మండిపడ్డారు.

వరదబాధితులు కన్నీరు మున్నీరు అవుతున్నారని.. నిత్యవసరాలతో సహా సర్టిఫికేట్లు.. పుస్తకాలు కొట్టుకుపోయినట్లుగా చెప్పారు. వరద సహాయక చర్యల్లో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్న హరీశ్.. "ఇళ్లపై నిలబడిన వరద బాధితులకు ఆహారాన్ని కూడా అందించలేదు. వరదల్లో మరణించిన కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలి. వర్షం తగ్గి రెండు రోజులు అయ్యాక కూడా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించలేదు. మంచినీరు.. ఆహారాన్ని సరఫరా చేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఖమ్మం.. మహబూబాబాద్ ప్రజలు బలయ్యారు" అంటూ హరీశ్ మండిపడ్డారు.

# జ్వరాలన్నీ డెంగ్యూ కావు

**-డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. వెంకటేశ్వర రావు**

**-షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**

**-షాద్ నగర్ డివిజన్లో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ కేసుల పై ఆరా..!**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి జ్వరాలు రావడం సహజం అంతమాత్రానా ప్రతి జ్వరాన్ని డెంగ్యూ జ్వరం అని అనుమానపడరాదని సూచించారు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. వెంకటేశ్వరరావు.మంగళవారం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని డాక్టర్ బి. వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ రకాల వ్యాధుల వలన అడ్మిట్ అయిన ఇన్ పేషెంట్లను ఆయన పరామర్శించారు. పేషెంట్లతో ఆయన మాట్లాడి వారి యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. షాద్ నగర్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేషంట్లందరికీ అవసరమైన రక్త పరీక్షలన్నీ కూడా చేయించాలని, వారికి సరియైన మందులు అందజేయాలని ఆదేశించారు. డివిజన్లో మొత్తం ఇప్పటివరకు 9 డెంగ్యూ కేసులు నమోదయి ఉన్నాయని, ఇందులో ఎనిమిది మందికి స్వాంతన చేకూరిందని, సత్యనారాయణ అనే మరొకరిని మాత్రం హైదరాబాద్ కు రిఫర్ చేసినట్లు సిబ్బంది వివరించారు. ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ మరియు చికెన్ గునియా వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పరీక్షల నిమిత్తము కావలసిన ల్యాబ్ కిట్లు అందుబాటులో లేకపోతే, ఇండెంట్ పెట్టండి వెంటనే సరఫరా చేస్తామని డాక్టర్ శ్రీనివాసరెడ్డి సూపరిండెంట్ కి తెలియజేశారు.ఈ సందర్భంగా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటైన మీడియా సమావేశంలో డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ వర్షాకాలంలో ఈగల వలన, దోమల వలన వచ్చే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా (బోదకాల వ్యాధి), చికెన్ గునియా,టైఫాయిడ్,వాంతులు,విరేచనాలు,గ్యాస్ట్రో, ఎంటర్టైటిస్ మరియు కలరా వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.ఈ సీజన్లో వ్యాధులు రాకుండా ఉండాలంటే ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీళ్లను వేడి చేసుకొని గోరువెచ్చగా తాగాలని,ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు వండుకొని తినాలని, షాద్ నగర్ ప్రజలకు తెలియజేశారు. ఎవరికైనా దగ్గు, జలుబు, జ్వరము వస్తే,వెంటనే గ్రామాలలో ఉన్న ఏఎన్ఎంలను మరియు ఆశలను,మా ఆరోగ్య సిబ్బందిని కలిసి తగిన చికిత్స తీసుకోవాలని తెలియజేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మలేరియా,డెంగు,చికెన్ గునియా,టైఫాయిడ్లకు కావలసిన పరీక్షలకు కిట్లు అన్ని అందుబాటులో ఉన్నాయని, అందరూ పరీక్షలు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.ఈ సీజన్లో ప్రజలందరూ అప్రమత్తంగా జాగృతులై ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ డిప్యూటీ డిఎంఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి,జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కె శ్రీనివాసులు,డిఎం మెన్ హెచ్ ఓ సి సి సురేష్, ఎంపీహెచ్వో శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## భద్రాచలం వద్ద పెరుగుతున్న

# గోదావరి నీటిమట్టం



**అక్షరవిజేత భద్రాచలం :** ఎగువ నుంచి వస్తున్న వరదతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నీటి ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతున్నది. మంగళవారం సాయంత్రం 6 గంటలకు 39 అడుగులకు నీటిమట్టం చేరింది. అర్ధరాత్రి వరకు 43 అడుగుల మేర నీటిమట్టం చేరుకుంటుందని అధికారులు చెబుతుండగా.. అదే జరిగితే మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉంది. వరద ఉధృతి పెరుతుండడంతో కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేశారు.
లోతట్టు ప్రాంత ప్రజలకు సూచనలు చేయడంతోభద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి నీటిమట్టం ఎగువ నుంచి వస్తున్న వరదతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నీటి ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతున్నది. మంగళవారం సాయంత్రం 6 గంటలకు 39 అడుగులకు నీటిమట్టం చేరింది.

# తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు..

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**అక్షరవిజేత హైదరాబాద్ :** తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రి ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీకి ఈ కమిషన్ పని చేయనుంది. చైర్మన్, ముగ్గురు సభ్యులతో విద్యా కమిషన్ ఏర్పాటు కానుంది. విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులను ప్రభుత్వం త్వరలోనే నియమించనుంది. చైర్మన్, సభ్యులు రెండేండ్ల పాటు ఈ పదవుల్లో కొనసాగనున్నారు.

# విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి




### -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారం యంగ్ ఓరేటర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణ కేంద్రం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంత్ర, శిక్షా లోకం, భారత్ దేకో, అలోకిత్ సంస్థలు పాల్గొని మండల రిసోర్స్ పర్సన్ లు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అన్ని పాఠ్యాంశాల బోధనతో పాటు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల్లో మాతృభాషతోపాటు ఆంగ్లంలో మాట్లాడగలుగుతామనే విశ్వసాన్ని పెంపొందించాలని కలెక్టర్ తెలిపారు. వారంలో రెండు రోజులు ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యం పై ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ఆయన సూచించారు. బోధించే సబ్జెక్టు పై ఉపాధ్యాయులకు పూర్తి పట్టు ఉన్నప్పుడే విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని ప్రదర్శింపజేయాలని కలెక్టర్ తెలిపారు. చిత్ర, సంభాషణతో పాటు వివిధ అంశాలతో పిల్లల్లో ఎలాంటి భయం లేకుండా ఇంగ్లీషులో మాట్లాడే విధంగా శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఓరేటర్స్ క్లబ్ నిర్వహిస్తున్న వర్క్ షాపు ఉపాధ్యాయులకు ఎంతగానో దోదపడుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, నిర్వాహక ముఖ్యులు పవిత్ర, అభిజిత్ లతో సంస్థల సభ్యులు నిక్షిత్, మొహవిన్, యాన్నీ, ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా క్యాతరాజు రమేష్



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాంబమూర్తి సామూహిక దేవాలయంలో నిర్వహించబోయే గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా క్యాతరాజు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ సాంబమూర్తి సామూహిక దేవాలయం ప్రధాన అర్చకులు భైరవపట్ల వెంకటేశ్వర శర్మ సమక్షంలో మంగళవారం గ్రామస్తులు సమావేశమై గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా క్యాతరాజు రమేష్, ఉపాధ్యక్షులుగా దేవునూరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ అశోక్, కోశాధికారిగా ఎరబాటి మహేందర్, సహాయ కార్యదర్శిగా బత్తిని రాజు, కార్యవర్గ సభ్యులుగా వీణవంక నవీన్, క్యాతరాజు రజనీకాంత్, గుడిమళ్ల రమేష్, వీణవంక ప్రసాద్, తంగళ్ళపల్లి వీరబ్రహ్మం, పోలంపల్లి శంకర్, కట్కూరి శ్రీధర్, నీరటి సంతోష్, దేవునూరి అశోక్, అన్నారపు కుమారస్వామి, వనం రాజేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# సరసమైన ధరలకే మట్టి వినాయకులు

- -3ఇంచుల నుండి 3 ఫీట్ల వరకు మట్టి వినాయకులు లభ్యం
- -సైజును బట్టి 45 రూపాయల నుండి 3 వేల రూపాయల వరకు ధర
- -మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం
- -మట్టి వినాయకుల విక్రయ దారుడు కుమ్మరి ఆంజనేయులు





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** మావద్ద సరసమైన ధరలకు మట్టి వినాయకులు లభిస్తాయని మట్టి వినాయకుల విక్రయదారుడు కుమ్మరి ఆంజనేయులు అన్నారు. మంగళవారం మట్టి వినాయకుల విక్రయ దారుడు కుమ్మరి ఆంజనేయులు అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి రోడ్డులో గల జనతా జ్యువలరీ షాపు ప్రక్కన హర్షిత లేడీస్ ఎంపోరియంలో మట్టి వినాయకులు లభ్యమవుతాయని అన్నారు. మా వద్ద 3 ఇంచుల నుండి 3 ఫీట్ల వరకు మట్టి వినాయకులు ఉంటాయని అన్నారు. సైజును బట్టి 45 రూపాయల నుండి 3000 రూపాయల వరకు ధర ఉంటుందని పేర్కొన్నారు. మట్టి వినాయకులను వాడడం వలన పర్యావరణాన్ని కాపాడిన వారం అవుతామని, మట్టి వినాయకులు నీటిలో సులభంగా కరిగిపోవడం వలన పర్యావరణంను పరిరక్షించుకోవచ్చని అన్నారు. కొన్ని కెమికల్స్ వాడిన వినాయకులను ఉపయోగించడం వలన పర్యావరణం కలుషితమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయకులనే ఉపయోగించాలని హితువు పలికారు. పర్యావరణ పరిరక్షకులు మట్టి వినాయకులనే ఉపయోగించాలని చెప్పిన సందర్భాలు చాలా ఉన్నాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### -మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శశికాంత్

**అక్షరవిజేత, కోట్ పల్లి** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని కోటిపల్లి మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అన్నారు అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం కోటిపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో మండల పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామానికి చెందిన అర్థ బక్కమ్మ హమీద్ కాజ మియా లాకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ తో కోటిపల్లి మండల్ అధ్యక్షులు శశి కుమార్ అన్నారు ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వం వారి పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ గ్రామ అధ్యక్షులు నబి మండల్ సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి మాధవ్ ప్రభాకర్ రెడ్డి ప్రతాపరెడ్డి అజ్జు శ్రీనివాస్ హనుమంత్ రెడ్డిరెడ్డి బిచ్చయ్య చంద్రారెడ్డి గోపాల్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాలకు తడిసి రైతు అనంతయ్య ఎద్దు మృతి

### -ప్రభుత్వం ఆదుకోవాలని అనంతయ్య వేడుకలు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండల పరిధిలోని అత్తాపూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి అనంతయ్య ఎద్దు మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి తడిచి మృతి చెందిందని ఆయన తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నారు. కొత్తపల్లి అనంతయ్యకు రెండు ఎద్దు ఉన్నాయి. అందులో ఒక ఎద్దు భారీ వర్షాలకు తడిసి సోమవారం రాత్రి 12 గంటలకు మృతి చెందిందని ఆయన కన్నీరు పెట్టుకున్నాడు. ప్రభుత్వం తరఫున స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య చొరవ తీసుకొని ఆర్థిక సహాయం చేయాలని రైతు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా వర్షాలకు పశువులు చనిపోతే 50 వేల రూపాయల వరకు ఇస్తామని చెప్పాడని, అధికారులు వెంటనే స్పందించి తమను ఆదుకోవాలని అన్నారు.

# సి పి ఎస్ ను రద్దు చేయండి

### -యూనియన్ జిల్లా నేత జయప్రకాష్ డిమాండ్

**అక్షరావిజేత రాజోలి:** కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ ను ( సి పి ఎస్) రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను ( ఓ పి ఎస్) అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ స్కీమ్ ను పునరుద్దరించాల్సిన ప్రభుత్వం కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేయకుండా యునైటెడ్ పెన్షన్ స్కీమ్ ను (యు పి సి) తీసుకొనిరావడం పట్ల ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కాంట్రి బ్యూటర్ పెన్షన్ స్కీమ్ (సి పి ఎస్) విధానం వలన ఉద్యోగ విరమణ తరువాత ఉద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. సి పి ఎస్, యు పి ఎస్ విధానం లను అమలు చేయకుండా, పాత పెన్షన్ స్కీమ్ నే తిరిగి పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు.



# సీరోల్ ఎస్సై నగేష్ ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



**అక్షర విజేత మరిపెడ:-** భారీ వర్షం ధాటికి మరిపెడ మండలంలోని సీతారాం తండాను వరద ముంచెత్తింది. దీంతో సమాచారం అందుకున్న సీరోల్ ఎస్సై నగేష్ తన సిబ్బందితో వెళ్ళి ప్రజలను ఎత్తైన ప్రదేశంలోకి తరలించడంతో పాటు ఓ వృద్ధురాలిని స్వయంగా ఎస్సై నగేష్ జోలె కట్టి ఎత్తుకొని వెళ్ళారు. వదలుచుకున్న సుమారు 100 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు చేశారు వారికి ఆశ్రమం భోజన సదుపాయాలు కల్పించిన ఎస్సై ఈ క్రమంలో ఎస్సై చూపిన ప్రతిభ, ధైర్య సాహసాలకు ఎస్సై నగేష్ ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

# రేపు జిల్లేపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ మండలం జిల్లేపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ తెలిపారు. హైదరాబాద్ నుంచి ప్రముఖ వైద్య నిపుణులు వస్తున్నట్లు చెప్పారు. ఉ. 9 గంటల నుంచి మ. 2 గంటల వరకు ఉంటుందన్నారు. సంకు కొండల్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారు.

# చెరువు కట్ట తెగుటకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**అక్షరవిజేత: నర్సింహులపేట** నర్సింహులపేట మండల కేంద్రంలో గల బంధం చెరువు క్రింద సుమారు 150 ఎకరాల శివారు భూమి కలదు ప్రధాన నీటి సౌకర్యమైన చెరువుకి ఇరువైపులా సుమారు 100 మీటర్ల పొడవైన అలుగు కలదు ఇటీవల కురిసిన భారీ వర్షానికి చెరువు నిండుకుండను తలపించేలా మారింది...

కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊసి పోయిన చందంగా ముదిరాజుల చర్యలు మారినవి పైనుండివచ్చె వరద ప్రవాహంతొ

చెరువులో ఉన్నటువంటి చేపలు వరద తాకిడికి కొట్టుకపోకూడదని ముదిరాజులు ఏర్పాటు చేసినటువంటి ఇనుప జాలీల కంచె వాటికి సపోర్టుగా రాతి దిమ్మలు ఏర్పాటు చేయడంవలన వరద ప్రవహంలో కొట్టుకొచ్చిన చెత్తాచెదారం ఇనుప జాలీలకు సుమారు మూడు ఫీట్ల ఎత్తు వరకు తట్టుకోవడం వలన నీరు బయటకు వెళ్లలేక కట్టపైన ఒత్తిడి పెరగడం వలన రెండు చోట్ల పెద్ద గండ్లుపడి పొలాల పై నుండి నీటి ప్రవాహం పోవడం వలన రెండు ఫీట్లమేరకు ఇసుక మేటలు వేయడం, నీటి ప్రవహానికి ఆరు కరెంటు పోల్లు విరిగిపోవడంజరిగిందని రైతులు ఆవేదన చెందారు 100 ఎకరాలలో తీవ్ర పంట నష్టం జరిగిందని దీనికి కారకులైన ముదిరాజులపై చర్యలు తీసుకోవాలని. ఇకనుంచి అయినా చెరువులలో కుంటలలో ఇనుపకంచెలు ఏర్పాటు చేయకుండా రెవిన్యూ శాఖ ఇరిగేషన్ శాఖ వారు చెరువులు కుంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రైతులు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ జి.సంజీవకు వినతి పత్రం సమర్పించారు, అదేవిధంగా 100 ఎకరాలలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ శాఖ ఏవో వినయ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు

ఈ కార్యక్రమంలో రైతులు అలు వాల నవీన్, గుండాల బిక్షం వెన్నం పుల్లారెడ్డి చిలువేరు యాకయ్య కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పల్లె బుజయ్య బొమ్మిశెట్టి రాములు మేర సాగర్ తాడబోయిన వెంకన్న,లక్ష్మణ్ భోగి రాములు భోగి నర్సయ్య చెన్నూరి నర్సింహారెడ్డి, చెన్నూరి హైమవతి నీరుడు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

# దాతృత్వ సేవా సంస్థ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**అక్షర విజేత నంగునూరు :-** నంగునూరు మండలంలోని పాలమాకుల గ్రామంలో ఆరు రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయినటువంటి గుండెల్ని నరసయ్య తండ్రి అట్లయ్య కుటుంబ సభ్యులకు దాతృత్వ సేవా సంస్థ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం బ్యాగు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దాతృత్వ సేవా సంస్థ ఫౌండర్ గుండెల్ని ఆశయ ఉపాధ్యక్షులు ఏల్పుల ఐలయ్య ప్రధాన కార్యదర్శి ఏటి ఆంజనేయులు కోశాధికారి పోర్ల రాజు కార్యదర్శి బసవరాజ్ స్వామి వర్దోలు మల్లేశం పంగ సంపత్ ఆసర్ల ప్రశాంత్ సుండు శ్రీకాంత్ సభ్యులు భుఖ్య సంపత్ కొండ పలకల సంపత్ నూనె కుమారస్వామి ఎల్లయ్య మహేష్ రమేషు యాదయ్య మల్లయ్య నరసయ్య గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సిద్దిపేట పట్టణంలో పలు ప్రాంతాలు సందర్శించిన కమిషనర్ అశ్రిత్ కుమార్

## పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత



**అక్షర విజేత సిద్దిపేట :** 3 వార్డులో పర్యటిస్తున్న సందర్భంలో ఖాళీ స్థలాల్లో చెత్త వేసి ఉండడం, పిచ్చి చెట్లు ఉండడం గమనించిన కమిషనర్ వెంటనే సంబంధిత ఖాళీ స్థలం యజమానులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశించారు. వార్డులో ఏపుగా పెరిగినటువంటి చెట్ల కొమ్మని కత్తిరించాలని ఆదేశించారు. హౌసింగ్ బోర్డు వద్ద గల మిడిల్ ట్రాన్ఫర్ స్టేషన్ లో ఎక్కువ మోతాదులో ఉన్నటువంటి పొడి చెత్త వెంటనే కంప్రెసర్ చేసి తరలించాలని ఐ టి సి వారిని ఆదేశించారు.

కెసిఆర్ నగర్ రెండు పడక గదుల వద్ద రోడ్డు పక్కన వేసినటువంటి చెత్తను వెంటనే తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. చెత్త వేస్తున్న వారిని గుర్తించాలని బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయకుండా చూడాలన్నారు. చెత్త వాహనానికి తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేసి ఇస్తున్నారా లేదా అని వాహనం వెంట వెళ్లి తనిఖీ చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పరిశీలించారు.

కోమటి చెరువు వద్ద గల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రిలో వెలువడే హానికర చెత్తను మున్సిపల్ చెత్త వాహనానికి గాని పట్టణ శివారు బహిరంగ ప్రాంతాల్లో గాని వేయకూడదని తప్పనిసరిగా ధర్మ ఏజెన్సీ వారికి మాత్రం అందజేయాలని సూచించారు. 6 వ వార్డులో శిధిలావస్థకు చేరిన గృహాలను పరిశీలించి వర్షాకాలం దృష్ట్యా శిథిలావస్థకు చేరిన గృహాలలో నివాసం ఉండకూడదని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. 20 వ వార్డులోని సిద్దార్థ పాఠశాల వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఛాంబర్ నుండి నీరు బయటకు రావడం గమనించి వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మురికి కాలువలో చెత్త,ప్లాస్టిక్ బాటిల్స్,సిల్ట్ వలన నీటి ప్రవాహం ఆగిపోయి నిరు నిలిచిపోయాయని కావున వెంటనే వాటిని తొలగించాలని పారిశుద్ధ సిబ్బందిని ఆదేశించారు. మురికి కాలువకు చుట్టూ ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చీదును తొలగించాలన్నారు.

కుశాల్ నగర్ లో గల స్మశానవాటికలో అసంపూర్తిగా ఉన్నటువంటి మూత్రశాల మిగులు పనులను పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. విద్యుత్ దీపాల సమస్య వలన రాత్రి వేళలో ఇబ్బందిగా ఉందని కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం బావిస్కాన పూల్ కెనాల్ లో గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రీయాజుద్దిన్ ,సాకి ఆనంద్ మరియు అధికారులు ఎ ఈ లు, టి పి ఓ ,సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా అవార్డుకు మహ్మద్ పాషా ఎంపిక



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** భుపాలపల్లి జిల్లా ఘనపూర్ మండల కేంద్రంలోని మహ్మద్ పాషా గత కొన్ని సంవత్సరములుగా ఎంతో మంది నిరుపేదలకు ఆర్థికంగా, ఆయుర్వేద వైద్యంతో చెస్తున్న సేవలను గుర్తించి కర్నాటక రాష్ట్రం బెంగుళూర్ లోని విజయనగరం శ్రీ ఆది కించినిగిరి మహిళా సంఘం భవనంలో భారత్ సేవా రత్న సమితి ఎస్ కె సాదిక్ ఆద్వర్యంలో ప్రముఖులు సినీ డైరెక్టర్ గుణవంత మంజు, దీసీ సాయబ్ ఇర్మట్, కర్నాటక రాష్ట్ర కనడ భాష అద్యక్షులు కృష్ణ బైరె గౌడ, సుప్రీం కోర్టు లాయర్ కృష్ణ మూర్తి, అనాధ సేవా ట్రస్టు సేవకులు డాక్టర్ మంజన్న గురువుల చేతుల మీదుగా ఈ నెల 27 న ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ ఇంకా మున్ముందు ఎంతో మంది నిరుపేదలకు సాయాన్ని అందిస్తూ..ప్రజల మన్ననలను పొందాలన్నారు. అవార్డు అందుకున్న పాషా మాట్లాడుతూ గురువుల ఆశీస్సులతో రానున్న కాలంలో ఎంతో మంది నిరుపేదలకు సాయాన్ని అందిస్తూ..విద్యలు నేర్పిన గురువుల రుణం తీర్చుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు సజన్ లాల్, భరత్ కుమార్, మహబూబ్, రాజాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన డిసిసి అధికార ప్రతినిధి తక్కలపల్లి



**అక్షర విజేత నర్సంపేట/**అశోక్ నగర్ గ్రామంలో నర్సంపేట నియోజకవర్గం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మునిగిపోయిన పంట చేన్లను లో లెవెల్ వంతెనను పరిశీలించిన వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ పాకాల వాగు వెంబడి సుమారు 300 ఎకరాలు వరదకు మునిగి దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం పాకాల వాగుపై లో లెవెల్ వంతెన వలన నర్సంపేట కొత్తగూడెం ప్రధాన హరహదారి రాకపోకలు బంద్ అయినా కావున హై లెవెల్ వంతెన కొరకు శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమలొ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్ది శ్రీనువాస్ అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, సొసైటీ డైరెక్టర జాడి అచ్చుత్ యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుస మునీందర్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు జాడి వెంకటేష్ పేండ్లి రాజు కర్ల రాజేందర్ వేంపల్లి సాయి కొట్టెం నర్సయ్య జోగ దేవేందర్ గట్టి రవి వేంపల్లి నరసయ్య రమణ కొమురయ్య తదితరులు పాల్గొనరు.

# బస్సు లారీ ఢీ...ఘోర రోడ్డు ప్రమాదం

## -ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి చేరిన మృతుల సంఖ్య

**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిః** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెలికట్టే గ్రామం టీక్య తండకు చెందిన ఇద్దరు దంపతులు మృతి చెందిన సంఘటన. పాలకుర్తి మండలం వావిలాల దగ్గర బస్సు లారీ ఢీకొని రోడ్డు ప్రమాదం జరిగినందున పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి మృతి, వెలికటి గ్రామం టీక్య తండకు చెందిన ఇద్దరు దంపతులు మృతి చెందారు. బస్సులో ఉన్న సుమారు 20 నుండి 30 మంది గాయాల పాలయ్యారు. కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని దగ్గర్లో ఉన్న స్థానికులు చెప్పుకొచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కొంతమందిని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందేలా చూస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## బాసరలో ఉగ్రరూపం దాల్చిన గోదావరి నది



**అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి పుణ్యక్షేత్రంలో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి మంగళవారం గోదావరి నది నిండుకుండలా మారింది, ఎగువన మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు నుండి దిగువనకు బాసర మీదుగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు లోనికి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. గోదావరీ నది ఘాట్ వద్ద హారతి కార్యక్రమాన్ని సురక్షిత ప్రాంతంలో శ్రీ వేద విద్యానంద గిరి స్వామి ఆధ్వర్యంలో దక్షిణ గంగా గోదావరి శాంతి పూజలు, నదీ హారతి కార్యక్రమాన్ని ఇటు ఆలయ అధికారులు,అర్చకులు,గౌదారమ్మకు శాంతి పూజలు ,గాజులు, చీరె సారతో ఘనంగా నిర్వహించారు...



## అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ అశ్రిత్ కుమార్

**అక్షర విజేత సిద్దిపేట** అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఐ ఏ ఎస్ ని కమిషనర్ అశ్రిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



## డాక్టర్ బి అనురాధ ఐపిఎస్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ అశ్రిత్ కుమార్

**అక్షర విజేత సిద్దిపేట :** డాక్టర్ బి అనురాధ ఐపిఎస్ ని కమిషనర్ అశ్రిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



## ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి : కాగజ్ నగర్ పట్టణంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సురేశ్, జయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ, తదితరులు ఉన్నారు.

## నూతన రెవెన్యూ చట్టం 2024 ముసాయిదా రైతుల పంటలు పండిస్తున్న భూములకు ఉపయోగపడే విధంగా ఉండాలి

**అక్షర విజేత నర్సంపేట/** తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ భూములపై అనుభవిస్తున్న రైతుల భూములు హక్కులు లేక ఇబ్బంది పడుతున్న విషయాల గురించి

ఈరోజు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ తరఫున క్యాంప్ కార్యాలయంలో మెమోరండం అందించడం జరిగింది

ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కన్వీనర్ సో మీ డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు వ్యవసాయ భూములపై హక్కు పత్రాలు లేక ప్రభుత్వం నుండి అందే సహాయాన్ని అందక అనేకమైన ఇబ్బందులు పడుతూ తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల ఆఫీసుల చుట్టూ అనేకమంది రైతులు తిరగలేక ఇబ్బందికి గురవుతున్నారు

సేద్యం చేస్తూ పంటలు పండిస్తున్న భూములపై హక్కు పత్రాలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారు వీరు సేద్యం చేస్తున్న భూములు ఎలాంటి అట్టి భూమిపై హక్కు లేని వారు రికార్డుల్లో ఉంటున్నారు

రికార్డుల్లో వీరిని మార్పిడి చేయాలంటే చేయలేని పరిస్థితిలో అధికారులు ఉండడం వలన రైతుల ఇబ్బందులు పడుతున్నారు

నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఈ మధ్యకాలంలో కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావాలని భావిస్తూ 19 పేజీలతో ఒక డాక్యుమెంట్ను ప్రజల సలహా సూచనల కొరకు విడుదల చేయడం జరిగినది

ఈ డాక్యుమెంటు మొత్తాన్ని పరిశీలించి మా తెలంగాణ రైతు సంఘం కమిటీ తరఫున రైతులు సేద్యం చేస్తున్న భూములపై ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతూ కొన్ని సలహా సూచనలు తెలియజేయడం జరుగుతుంది

ధరణి పోర్టల్ ను సవరణ చేయాలి సాదా బాయి నామ అమలు చేయాలి

ప్రతి గ్రామానికి రెవిన్యూ ఉద్యోగిని నియమించాలి, రికార్డును భద్రత



పరుస్తూ ప్రతి సంవత్సరం జమాబంది చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా సర్వేనెంబర్ యూనిటీగా తీసుకొని భూములు సర్వే చేయాలి

రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్ చేసుకునే ముందే ఏమైనా లోపాలు ఉంటే రూపాయలు కట్ కాకముందే కంప్యూటర్ లో దీనిని అభ్యంతరాన్ని చూపించాలి. రైతుల బ్యాంకర్ల వద్ద రుణం పొందినప్పుడు బ్యాంకు వారు 1బి మాత్రమే పరిణోగంలోకి తీసుకోవాలి పాస్ పుస్తకం తీసుకోకూడదు పహణిలో ఖాస్తూ కాలం ఉండాలి

పైన తెలిపిన విషయాలను రైతులకు ఉపయోగపడేలా విధంగా చట్టాలు రూపొందించి రైతు ప్రభుత్వం అనే విధంగా చూడాలని తెలంగాణ రైతు సంఘం కమిటీ తరఫున ప్రభుత్వానికి విన్నపం చేస్తూ ఈ రోజు నర్సంపేట శాసన సభ్యులైన దొంతి మాధవ రెడ్డి కి మెమోరాండం ఇవ్వడం జరిగినది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సంఘ కోశాధికారి సిరుల రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు రేముడాల దామోదర్ రెడ్డి రవీందర్ సమ్మిరెడ్డి ఎస్ వినోద్ కుమార్ రమేష్ ఇంకా తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రావణమాస భజన ముగింపు కార్యక్రమం

**అక్షర విజేత, తాండూరు** శ్రావణమాసం భజన కార్యక్రమం ముగింపు సందర్భంగా తాండూరు రాజీవ్ గృహకల్ప శ్రీ భవాని మాత మహిళా భక్త బృందం మరియు వికారాబాద్ గంగవరం సద్గురు భజన మండలి ఆధ్వర్యంలో పెద్దేముల్ మండలం కందనెల్లిలోని అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో భజన కీర్తనలు ఆలపించారు. శ్రావణమాసం నెలరోజులపాటు భక్తి కీర్తనలు ఆలపించి సోమవారం అమావాస్య సందర్భంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. శనివారం రాత్రి 9 గంటలకు ప్రారంభమైన భజన తెల్లవారుజామున ఆరున్నర గంటల వరకు నిర్విరామంగా కొనసాగింది. తెల్లవారుజామున ఆంజనేయస్వామి, శివాలయం లో పూజలు, గంగపూజ అనంతరం శ్రావణమాస భజన కార్యక్రమం ముగించారు. కార్యక్రమంలో కందనెల్లి ఆంజనేయ భజన భక్త బృందం సభ్యులు యువకులు పాల్గొన్నారు. అంపెలి పురుషోత్తమ్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## బీఆర్ఎస్ మాజీ మంత్రుల కార్లపై రాళ్ళదాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది






**అక్షర విజేత నర్సంపేట /** ఖమ్మంలో వరద భాదితులను పరామర్శించి సహాయం చేయటానికి వెళ్ళిన వారి పై దాడి హేయమైన చర్య..
- రేవంత్ రెడ్డి ఖమ్మంలో ఉన్న సమయంలోనే ఈ దాడి జరిగింది..
- తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ ది.
- ఎన్నో త్యాగాలు,పోరాట స్పూర్తి గల సైనికులున్న పార్టీ బీఆర్ఎస్.. మాకు ఈ దాడులు కొత్తకాదు..
- బీఆర్ఎస్ దాడులు చేయాలనుకుంటే ముఖ్యమంత్రి ఖమ్మం నుండి హైదరాబాద్ వెల్లేవారా..? బీఆర్ఎస్ ఇలాగే దాడులకు పాల్పడితే తెలంగాణలో అదికార పార్టీ శాసనసభ్యులు,ఎంపీలు తమ నియోజకవర్గాల్లో తిరగగలరా అని హెచ్చరించిన పెద్ది సుదర్శన్ రెడ్డి.
- పరిపాలన చేతకాక.సహాయం చేసే వీళ్ళపై దాడులు పూర్తి ఆక్షేపనీయం- అదికారంలో ఉన్న కాంగ్రేస్ పార్టీ ప్రతిపక్షంపై రాళ్ళదాడులకు పాల్పడితే ప్రతిపక్షంలో ప్రజలపక్షాన నిలబడే మేమే వేటితో దాడులు చేయాలి- దాడుల సంస్కృతి బీఆర్ఎస్ ది కాదు.తెలంగాణ అభివృద్ధి కావాలనే మా ఏకైక లక్ష్యం ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు..

## వర్షప్రభావిత ప్రాంత బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లాలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను, పంటలను మంత్రి ధనసరి సీతక్క, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, డాక్టర్ మురళీ నాయక్ లతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ముఖ్యంగా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం సమీపంలోని ఆకేరువాగుపై ఉన్న 365 జాతీయ రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పూర్తిగా రోడ్డు ధ్వంసం కాగా ఆ ప్రాంతాలను పరిశిలించారు. మరిపెడ మండలం సీతారాం తండా, ధర్మారం తండా లో పర్యటించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. వరదల కారణంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు. అమెరికాలో కేటీఆర్ ఎంజాయ్ చేస్తూ ఇక్కడి వరదల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పనిచేయడం లేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కల్వకుంట్ల కుటుంబం దోచుకున్న లక్షల కోట్లల్లో వేల కోట్లు బాధితులకు సహాయం



కింద ఇవ్వాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం వరద బాధితులకు అండగా ఉంటుందనే విశ్వాసాన్ని ఇచ్చేందుకే ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

# భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



అక్షర విజేత సిద్దిపేట రాబోవు 24 గంటల్లో వాతావరణ శాఖ ప్రకటించిన దాని ప్రకారం జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని.

ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల వాగులు వంకలు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నందున అటువైపు ప్రజలు ప్రయాణికులు వెళ్లకుండా బారికెట్స్ ఏర్పాటు చేసి అనునిత్యం నిఘ ఉంచాలని సూచించారు.

నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని,జిల్లాలో మోయ తుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున, మరియు హుస్నాబాద్ నుండి వరంగల్ వెళ్లే రహదారిపై ప్రజలను అప్రమత్తం చేయాలని హుస్నాబాద్ పోలీసులకు సూచించారు. మరియు సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతతో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు, చెట్లు చెట్ల కొమ్మలు, కట్టెలు, లేదా స్టాపర్స్ పెట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలతో మరియు ప్రజాప్రతినిధుల తో ఫోన్లో మాట్లాడి పరిస్థితి తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పట్టణాలలో గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల గురించి సమాచారం తెలుసుకుని, ఇండ్లు కూలే ప్రమాదంలో ఉంటే సంబంధిత అధికారుల సహకారంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. కావున అలాంటి ఇళ్ళల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండిన క్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలను కుటుంబ సభ్యులను వాగులు చెరువులు కుంటలను తిలకించేందుకు ఎవరు వెళ్లవద్దని సూచించారు.మత్స్యకారులు కూడా చేపలు పట్టడానికి వెళ్లవద్దని సూచించారు

నిర్విరామంగా కురిసే వర్షాల కారణంగా విద్యుత్ స్థంబాలకు ఎర్థింగ్ ద్వారా విధ్యుత్ సరఫరా అయ్యి కరెంట్ షాక్ తగిలే అవకాశం వున్నందున జిల్లా ప్రజలు పిల్లలు ఎవరు కూడా విద్యుత్ స్థంబాలను కానీ విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా జాగ్రత్తగా వుండాలని, అలాగే విధ్యుత్ సరఫరా లో ఏదైనా లోపం ఉంటే వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా వరత ఉద్ధృతి ఎక్కువ ఉన్న ప్రదేశాలలో ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. అలాగే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100 నెంబర్లకు సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతామని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.

మంగళవారం ఐడిఒసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కాలుష్య నియంత్రణ మండలి ఆద్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కృత్రిమ ,రంగులు, రసాయనాలతో కూడిన విగ్రహాలు పూజించి చెరువులలో, కాలువలలో నిమజ్జనం చేయడం వలన జల వనరులు కాలుష్యానికి గురవుతున్నాయని, తద్వారా జలాల్లో నివసించే జీవరాసులు మనుగడ కష్టమవుతుందని తెలిపారు. మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. పర్యావరణం పరిరక్షణలో భాగంగా ప్రజలకు అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ నెల 6వ తేదిన జిల్లాలోని ప్రధాన కూడళ్ళలో 8 అంగుళాల మట్టి గణపతి లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రజలు మట్టి విగ్రహాలను పూజించి జలాశయాలు కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి ఏఈ సుభాష్ , పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ రెడ్డి, డీఈఓ రాజేందర్, బిసి, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునిత, ఉద్యానవన శాకాధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, లైటింగ్ వ్యవస్థను బాగు చేయాలి



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి బెల్లంపల్లి పట్టణంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు లైటింగ్ వ్యవస్థను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని కోరుతూ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ ని కలిసి కోరడం జరిగింది. మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాదిగ హక్కుల దండోరా నాయకులు, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతరం చిలుక రాజనర్సు మాట్లాడుతూ పట్టణంలో కురిసిన భారీ వర్షం వల్ల జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయిందని అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో వరద నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. దీంట్లో భాగంగా దెబ్బతిన్న రోడ్లు, లైటింగ్ వ్యవస్థ ను బాగు చేయాలని కోరారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడే అవకాశం ఉన్నందున పట్టణంలోని అన్ని వార్డులలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయాలని సూచించారు. వర్షాల వల్ల ఇండ్లు కోల్పోయి లేదా దెబ్బతిన్న వారికి తక్షణమే సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగారపు రమేష్,రాష్ట్ర కార్యదర్శి అరికీళ్ళ దుర్గయ్య, రాష్ట్ర కార్యదర్శి కాంపల్లి రాజం, పట్టణ అధ్యక్షులు ఎనగందుల శివాజీ, పట్టణ ఉపాధ్యక్షుడు భోగ రాజయ్య, సీనియర్ నాయకులు ఆకునూరి రాజకుమార్, సుంకు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



అక్షర విజేత సిద్దిపేట గణేష్ మండపాల నిర్వహకులు ఆన్లైన్ లింక్ ద్వారా విగ్రహాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి, పర్మిషన్ తీసుకోవాలి. ఆన్లైన్లో పర్మిషన్ తీసుకుంటే భద్రత కల్పించడం సులువు అవుతుంది.భిన్నత్వంలో ఏకత్వంలో పండగలు జరుపుకోవడం మన సిద్దిపేట జిల్లా సంప్రదాయం. గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని సిద్దిపేట జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకులకు, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ పలు సూచనలు చేశారు.. గణేష్ మండపాల నిర్వహకులు విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్ ద్వారా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని,ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ .హెచ్.టీ.టీ.పి.ఎస్ పోలీస్ పోస్టల్. టీఎస్ పోలీస్. గౌట్ ఇన్.ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత ఏసీపీలు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.

గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో బాక్స్ టైప్ స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.

సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం జరిగేందుకు అవకాశం ఉంటుంది కావున ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100 గాని లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100, సిద్దిపేట ఏసిపి/8712667310, గజ్వేల్ ఏసిపి 8712667330, హుస్నాబాద్ ఏసిపి/ 8712667350 మరియు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.

## వంతెనపైకి చేరిన నీరు.. రాకపోకలు బంద్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి భారీ వర్షాలకు సిర్పూర్ మండలం వెంకట్రావుపేట, పోడ్సా సమీపంలోని పెన్ గంగా బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో అధికారులు మంగళవారం రాకపోకలు నిలిపివేశారు. అలాగే మండలంలోని హుడుకిలి బ్రిడ్జి పైకి భారీగా వరదనీరు చేరింది. దీంతో హుడికిలి, మాకిడి, జక్కాపూర్ గ్రామాల ప్రజలు జలదిగ్భంధంలో ఉన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి వరద నీటిలోకి ఎవరు వెళ్లకూడదని అధికారులు, పోలీసులు సూచించారు.

## సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం



అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట పట్టణానికి చెందిన శశిధర్ గంగాధర్, ఆంజనేయులు, అనే వ్యక్తులు సిద్దిపేట పట్టణంలో తమ ఫోన్లు పోగొట్టుకున్నామని పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సీ ఈఓఐఆర్ గౌట్ ఇన్ అనే వెబ్సైట్లో ఫోన్ల యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడరు. అట్టి ఫోన్లలో దొరికిన వ్యక్తులు టెక్నాలజీ ద్వారా గుర్తించి వారి వద్ద నుండి ఫోన్ స్వాధీనం చేసుకుని పోగొట్టుకున్న బాధితులకు ఫోన్లు అప్పగించడం జరిగింది. ఫోన్ దొరికిన బాధితులు ఆనందం వ్యక్తం చేసి వన్ టౌన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తోటపల్లి వాగులో కొట్టుకపోయిన లక్ష్మయ్య మృతదేహం లభ్యం

రెండు రోజులు రెస్క్యూ ఆపరేషన్ చేసిన అన్నీ తానై నడిపించిన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను.



అక్షర విజేత సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మృతదేహాన్ని ఎలాగైనా త్వరగా లభ్యమయ్యేలా చూడాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను కు ఆదేశించారు.సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి, సిబ్బంది మరియు గజ ఈతగాళ్ల సహాయంతో రెండు రోజుల రిస్క్యూ ఆపరేషన్ చేసి మంగళవారం రోజు లక్ష్మయ్య మృతదేహాన్ని కనుక్కున్నారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమాస్టర్ గురించి ప్రభుత్వ ఆసుపత్రి పంపించడం జరిగింది. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మృతదేహాన్ని లక్ష్మయ్య మృతదేహాన్ని బంధువులకు అప్పగించడం జరుగుతుంది. రెండు రోజులు రిస్క్యూ ఆపరేషన్ చేసి మృతదేహాన్ని కనుక్కున్నందుకు పోలీస్ కమిషనర్ సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది, గజతగాళ్లను అభినందించారు.

# పది రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలను సందర్శిస్తాం

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్**



అక్షర విజేత కొండపాక వచ్చే పది రోజులలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శిస్తామని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ తెలిపారు. మంగళవారం రోజున కొండపాక మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని అదేవిధంగా వంట గది ని వంట సామాగ్రిని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న పాముల పుట్టను చూసి ఇది విద్యార్థులకు అత్యంత ప్రమాదకరమని దానిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని కోరగా విద్యార్థులు పాఠశాలలో కోతుల బెడద, పాములు గదలలోకి వస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా స్నానాలకు వేడి నీరు అందించే విధంగా చూడాలన్నారు. పాఠశాలలో వాలీబాల్ తదితర ఆట వస్తువులు లేవని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే స్పందించిన అడిషనల్ కలెక్టర్ వాలీబాల్ కిట్ పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులు 10/10 సాధించాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అన్ని పాఠశాలలను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి , కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు డాక్టర్ శ్రీధర్, కొండపాక తహసిల్దార్ దిలీప్ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఓ గౌతమి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గోడ పత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

అక్షర విజేత సిద్దిపేట వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, పర్యావరణాన్ని. కాపాడాలని సిద్దిపేట్ జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ఆర్. సి.పురం వారు రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల, సహజ రంగులు ఉపయోగించి తయారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలి అన్నారు. మట్టి గణపతే మహాగణపతి



అని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రవీందర్, పర్యావరణ శాస్త్రవేత్త, కాలుష్య నియంత్రణ మండలి, ఆర్.సి. పురం తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఆదుకుంటాం

- రెండు రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
- వరద కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు
- ఎకరాకు పదివేల నష్టపరిహారం అందజేస్తాం
- వరద బాధితులకు ఇందిరమ్మ గృహాలను నిర్మిస్తాం
- వరద ప్రభావంలో చనిపోయిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షలు అందజేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





అక్షర విజేత మరిపెడ:- భారీ వర్షాల,వరదల నేపథ్యంలో జిల్లా లో పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంలో భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అని అన్నారు సీతారం తండ ముంపు గ్రామాన్ని సందర్శించి బాదితులకు మనోధైర్యాన్ని నింపిన ముఖ్యమంత్రి

మరిపెడ – పురుషోత్తమాయ గూడెం జాతీయ రహదారి వరదల కారణంగా కొట్టుకుపోయిన రోడ్లను పరిశీలించారు ఇండ్లు నష్టపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.చనిపోయిన వారికి 5 లక్షల నష్టపరిహారం ఇస్తామన్నారు పది రోజుల వరకు నిత్యావసర సరకులు ఉచితంగా పంపిణీ కుటుంబానికి పది వేల చొప్పున తక్షణ సహాయం అందజేయాలని కలెక్టర్కి సూచించారు ఆకేరు వాగులో పంటనష్టం అయిన వారికి ఎకరానికి పదివేల చొప్పున ఆర్థిక సహాయం పశు నష్టం, పంట నష్టం ఇతర వాణిజ్య పంటల నష్టం పై ప్రత్యేక సర్వే నిర్వహించి పరిహారం అందజేస్తాం అని అన్నారు.

ఆకేరు వాగు పొంగి ఇండ్లలోని పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డులు,సర్టిఫికెట్లు తడిచిపోయినందున ఒకే ఎఫ్.ఐ.ఆర్ దాఖలు చేసి అందరికి నూతన కార్డులు, సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశించారు.ఆకేరు ప్రవాహం నీటి నియంత్రణ పై శాస్త్రీయంగా అంచనా వేసి నూతన వంతెనను నిర్మించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు

జిల్లాలో 28 సెంటిమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు.అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరమన్నారు,జిల్లాలో 4గురు చనిపోయారు. అందులో ఇద్దరు ఈ జిల్లా వాసులు, మరో ఇద్దరు ఖమ్మం జిల్లా వాసులు మహబూబాబాద్ జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 680 మందికి పునరావాసం కల్పించాం.సీతారామతండా లో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు తెలియజేశారు చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను సురక్షితమైన ప్రాంతానికు తరలించాలని కలెక్టర్ ను ఆదేశించారు. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి పదివేల సాయం జాతీయ విపత్తు గా ప్రకటించాలని ప్రధాని కి లేఖ రాశాం అని అన్నారు.జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధానమంత్రి ని కోరుతున్నాం అని అన్నారు వరదతో చేరిన బురదను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి దోమల నివారణ చర్యలు తీసుకోవాలి నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్దరించాలి అని అన్నారు వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోవాలి అని అన్నారు వాటిని కలెక్టరేట్లలో ఉంచాలని హైడ్రా తరహా లో జిల్లా లో ఒక వ్యవస్థ ను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలి అని చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం చెరువు ల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతాం చెరువుల ఆక్రమణలో ఎంతటి వారున్నా వదిలి పెట్టం. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలి చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్దం చేయాలి అక్రమ నిర్మాణాల వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయి అని అన్నారు ఆక్రమణల తొలగింపునకు పక్కా ప్రణాళిక స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందు కు రావాలి,

ఎడతెరిపి లేని వర్షాలు వరద బీభత్సం తీవ్ర నష్టం మిగిల్చిందని ప్రధాని నరేంద్ర మోదీ ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి అందించాలని తక్షణ సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ భూములు కుంటలు చెరువులను యధేచ్ఛగా కబ్జా చేసిన భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకుంటాం.జల ప్రలయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికీ 5 లక్షల రూపాయల పరిహారం అందిస్తాం.

పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగులో మృతి చెందిన తండ్రి కూతురు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తాం.వరద ప్రవాహంలో సర్వం



కోల్పోయిన మూడు తండాలకు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇల్లు నిర్మిస్థాం.వరదల్లో మృతి చెందిన పశువులకు 50 వేల రూపాయలు మేకలు గొర్రెలకు నష్టపరిహారం అందిస్తాం అని అన్నారు వరద ప్రవాహంలో 30 వేల ఎకరాలలో పంటల నష్టం జరిగిందని ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పంట పరిహారం అందిస్తాం.ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందిస్తాం.హైదరాబాద్ లో హైడ్రా తరహా ప్రక్రియను మహబూబాబాద్ లో కూడా అమలు అమలు చేస్తామన్నారు,

వరద బాధితుల కోసం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఒక్కరోజు మూలవేతనాన్ని విరాళంగా ఇవ్వడం హర్షించదగ్గ విషయం మన్నారు,

మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థిని సాయి సింధు, తన కిట్టి బ్యాంక్ బ్యాలెన్స్ 3వెలు ముఖ్యమంత్రి సహాయనిధి, వరద బాధితుల సహాయార్థం అందజేశారు,రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురి అయిన రైల్వే ప్రయాణీకులు 17వందల మందిని సురక్షిత ప్రాంతాలకు పంపి వారికి కావాల్సిన ఆహారం, వసతి అందించి జిల్లాలో ఆస్తి,ప్రాణ నష్టం తగ్గించిన అధికంగా లేకుండా ముందస్తు ప్రణాలికలతో పనిచేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు, వరదలు కారణంగా నష్ట పోయిన వారి వివరాలు తెలుసుకుంటూ క్షేత్ర స్థాయిలో ఆదేశాలు జారీ చేస్తూ, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి గారికి జిల్లా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ..విపత్తులు సంబవించినపుడు నష్ట నివారణ కోసం ప్రత్యేక అన్ని విభాగాలతో ప్రత్యేక కోఆర్డినేషన్ కమిటీ నియమించాలన్నారు. జిల్లా లో జరిగినప్రాణ,పశు ,ఆస్తి,పంట,రోడ్లు,చెరువులు నష్టం యొక్క పూర్తి వివరాలు సేకరించాలన్నారు. జిల్లా లో వర్షాల కారణంగా ముందస్తు ప్రణాళికలతో పనిచేసిన వారి సేవలు మరువలేనివి అన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, సంబంధిత అధికారులు. పాల్గొన్నారు.

# పిల్లలకు గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పోషక ఆహారం తీసుకోవాలి, సిపిడిఓ పద్మావతి

గోపాలపురం మండలం అక్షర విజేత, పిల్లలకు గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ పౌష్టిక ఆహారం తీసుకోవాలని సిపిడిఓ పద్మావతి అన్నారు. మంగళవారం వదలకుంట గ్రామంలో మహిళా అభివృద్ధిశిశువు సంక్షేమ ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారం మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిడిఓ పద్మావతి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఆహారం అలవాట్లపై అవగాహన కల్పించారు. సంపూర్ణ ఆహారం తీసుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని సూచించారు. బిడ్డకు 7వ నెల నుండి రెండవ సంవత్సరం వచ్చేంతవరకు బిడ్డకు అనుబం ఆహారం, తల్లిపాలు, పై ఎన్ని రకమైన ఆకుకూరలు ఏ రకమైన పప్పు దినుసు తింటే ఆరోగ్య పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు ఫ్రీ స్కూల్ ఉపయోగాలు ఫుడ్ ఎగ్జిబిస్ ద్వారా విచారించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్



జొన్నపూడి మనమ్మ, సూపర్వైజర్ జీవి రవణమ్మ, సచివాలయం సిబ్బంది మరియు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# ముంపు ప్రాంత ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది : మాజీ ఎమ్మెల్యే పెద్ది



**అక్షర విజేత నర్సంపేట /** నల్లబెల్లి పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ 90 శాతం ప్రాజెక్టు పనులు పూర్తయినవి రిజర్వాయర్ అవసరం లేదు....ఇప్పుడున్న ప్రాజెక్టుతో నాలుగు మండలాలకు సమృద్ధిగా నీరు అందించవచ్చును ముంపు ప్రాంత ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది.కేసులు పెట్టి గిరిజన రైతులను పోలీసులు వేధించవద్దు.. రైతులను అవమానించే విధంగా ఎమ్మెల్యే వ్యాఖ్యలు...

ఇరిగేషన్ అధికారులతో సమీక్ష జరిపి ప్రాజెక్టు పైన ఎంఎల్ఏ అవగాహన పెంచుకోవాలి...

– అనుభవం సమాజానికి అన్నం పెట్టేలా ఉండాలి మాధవ రెడ్డి మంచి కాంట్రాక్టర్ గా అభివృద్ధిలో మీరు మంచి నైపుణ గల వారిని సమాజానికి తెలిసిందే మరి మీ వ్యక్తిగతమైనటువంటి స్వార్థం కోసం రంగయచెరువు ప్రాంత ముంపు గ్రామాలను ముంచే ప్రయత్నం చేయవద్దు, ఈ వ్యక్తిగత ఆదాయ వనరుల కోసం రంగయ్య చెరువు రిజర్వాయర్ కట్టాలని చెప్పి మొన్న ఉత్తంకుమార్ రెడ్డి పర్యటనలో మీరే స్వయంగా మాట్లాడినటువంటి వీడియోలు బయటకు రావడం జరిగింది..

– దానికి ఆ ప్రాంత గిరిజన ప్రజలు అమాయక రైతులు తీవ్రమైన ఆందోళన చెంది మళ్లీ పాత రోజులు వచ్చినాయి, గతం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు అక్కడ రిజర్వాయర్ కట్టి వేల ఎకరాల భూములను ముంచి అనేక గ్రామాలను ముంపుకు గురిచేసి, అనాథలను చేయాలనుకున్నా కుట్రలు రైతుల మీద తుపాకులను ఎక్కుపెట్టించినవ్

– వయసులో పెద్దవారు రెండుసార్లు ఎమ్మెల్యే గెలిచినవ్ నియోజకవర్గ ఇరిగేషన్ సర్క్యూట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఇరిగేషన్ శాఖ మాత్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు నేతృత్వంలో నర్సంపేట నియోజకవర్గనికి ఇరిగేషన్ సర్క్యూట్ ప్లాన్ చేయడం జరిగింది .

– ఆనాడు ప్రెస్ మీట్ పెట్టి కూడా ఇద్దరూ నాయకులు ఉండే వారిప్పుడు నర్సంపేట శాసన సభ్యులుగా ఒకరు పరకాల శాసనసభ్యులు ఒకరు, అప్పుడే ఎమ్మెల్యేగా ఉండే మీరు అధికార పార్టీ మీరిద్దరూ కలిసి ఆనాడు రిజర్వాయర్ ను ఒక 60% మరొక 40% ప్యాకేజీ పంచుకున్న చరిత్ర మీది

– నర్సంపేట ప్రధాన ఇరిగేషన్ సర్క్యూట్ డిజైన్ చేసి ఏ నీళ్లు ఎటు పోవాలో చూపించము ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్నా నీకు అవగాహన లేదు

కేసీఆర్ తో , కేటీఆర్ తో, హరీష్ రావు గారితో, నాకున్న సంబంధాలతో నా ప్రాంత ప్రజలకు ఉపయోగపడాలని

ఇరిగేషన్ సర్క్యూట్ పై నర్సంపేట లో ప్రెస్ నోట్ రిలీజ్ చేసినాం . మీరిద్దరికీ బాగా అనుభవం ఉన్నది వయసులో పెద్దవారు కదా. మీ సలహాలు సూచనలు ఉంటే ఏమైనా చెప్పండి ఈ నియోజకవర్గానికి ఈ రకంగా నీళ్ల ప్లాన్ చేస్తున్నాం రంగయ్య చెరువు రీ డిజైన్ చేస్తున్నాం మీరు గతంలో ఉన్నప్పుడు రిజర్వాయర్ పేరు మీద ప్రజలను భయపెట్టిన్రు . అది ముందుకు పోలేదు దాన్ని రీ డిజైన్ చేస్తున్నాం

– ఈ దేశంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఇండోర్ పట్టణం దగ్గర ఈ దేశంలోనే మొట్టమొదటిసారి టెక్నాలజీతో స్ప్రిన్లర్ విధానం దేశంలో అందుబాటులోకి వచ్చింది. దాన్ని స్టడీ చేయడానికి ప్రభుత్వం యొక్క ఇరిగేషన్ అధికారులతో అక్కడికి వెళ్తున్నాము దాన్ని స్టడీ చేస్తున్నాము . రంగయ్య చెరువు సంబంధించినటువంటి నీటి కేటాయింపులు ఏవైతే ఉన్నాయో ఆ నీళ్లను సద్వినియోగ పరుస్తాము, వాళ్ల ఆ దునుకునే రైతుల పాదాలు కడిగి పవిత్రమైన గోదావరి జలాలు తీసుకువచ్చి రెండు పంటలు పండిస్తాము డైరెక్టు కాలువల ద్వారానే రైతు చేనులకు నీళ్లు తీసుకొస్తామని ఆనాడు డిజైన్ విడుదల చేయడం జరిగింది.

– అప్పుడు మీరు ఎమ్మెల్యేగా ఉన్నారు నేను ఓడిపోయి ఉన్నాను. ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి ముందు మళ్లీ రిజర్వాయర్ గురించి మాట్లాడ0 ఎందుకు డిజైనింగ్ అయిపోయింది గత నాలుగు సంవత్సరాలుగా రెండో పంటకు పాత రంగయ్య చెరువు నింపడం జరుగుతుంది , పాత ఆయకట్టుకు రెండు పంటలు పండుతున్నాయి ,

ఇవాళ రైట్ మెన్ కెనాల్ (కుడి కాలువ నల్లబెల్లి,దుగ్గొండి)15000 ఎకరాలు .లెఫ్ట్ మెయిన్ కెనాల్ కి (ఎడమ కాలువ నల్లబెల్లి,నర్సంపేట)10000 ఎకరాలు లింకు మెయిన్ కెనాల్ (నల్లబెల్లి,ములుగు ) కూడా 7500 ఎకరాలు, నీళ్లు ఇచ్చేటువంటి ప్రాజెక్టు చివరి దశకు వచ్చింది ఇవాళ మొత్తం పంప్ హౌస్ అయిపోయింది దాని సంబంధించిన పంపులు నుంచి నీళ్లు రావడం జరుగుతుంది. పాత ఆయకట్టు రైతులు లబ్ధి పొందుతున్నారు. కాలువలకు కూడా ప్రధాన కాలువలు రైట్ మెయిన్ కెనాల్ అంటే నల్లబెల్లికి , దుగ్గొండి మండలాలకు నీళ్లు వెళ్ళడనికి కాలువలు ఉన్నవి

– రుద్రగూడెం హైవే కు సంబంధించిన పనులు పెండింగ్లో ఉన్నాయి

– కాల్వ తవ్వితే నర్సంపేట మండలం రాజుపేట, దబ్బిరిపేట చెరువు వరకు కాలువ నీరు పారాడం జరుగుతుంది .

– ఇప్పుడు ఎందుకు వచ్చింది ఇది రిజర్వాయర్ సమస్య ఎవరు అడిగినారు మిమ్మల్ని మీ స్థానిక కాంగ్రెస్ నాయకులైన కనీసం మిమ్మల్ని అడిగినారా

– సామాన్య రైతులు మీ దృష్టికి తీసుకు వచ్చినారా. ఎవరైనా ఒక ప్రెస్ మీట్ పెట్టి రిజర్వాయర్ కావాలని మిమ్మల్ని అడిగినారా. ఎక్కడైనా ఈ నాలుగున్నర ఏళ్ల నుంచి ఆ చర్చ ఉన్నదా ఇప్పుడు ఎవరి స్వార్థం కోసం రిజర్వాయర్ గురించి వచ్చిన మాట అది నీ నోట్లో నుండి వచ్చింది తప్ప ఇతరుల నోటి నుండి వచ్చిందా

– నిన్న నీ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ పెడుతది రిజర్వాయర్ గురించి అలాంటి ఆలోచన లేదు దుష్ప్రచారం అంటారు..

– నిన్న మీరు మాట్లాడిన అహంకారం మాటలు ఎంత అహంకారమైన మాటలవి రైతుల భూములు పోతాయి అంటే వెంట్రుక మందం పోతాయి అంటావా గిరిజన తండాలు పోతాయి అంటే రోడ్డు మీద ఇల్లు అంటావా, పదవుల కోసం ఎవరైనా కండ్లు పైకి పోతాయా గిరిజన ఓట్ల తో కదా , రైతుల ఓట్లతో నే కదా మీరు గెలిచింది . ప్రజాపాలన అంటే ఏమిటి ప్రజలతోనే పాలన చేయాలి.

– ప్రజలు అనుకుంటున్నారా రిజర్వాయర్ కావాలని ఎక్కడైనా మీకేమైనా వినతిపత్రం అందించారా కలెక్టర్ గారికి ఇచ్చారా ఎవరైనా ప్రెస్ మీట్ పెట్టి అడిగినారా, ఎన్నికలు కూడా అయిపోయినాయి తీర్పు వచ్చింది మీరు గెలిస్తే ఈ రిజర్వాయర్ ను తెరమీదికి తీసుకొస్తాను అని చెప్పినావా .

– ఎవరు తీసుకొచ్చారు ఈ చర్చ దిష్టి బొమ్మలు కాలడానికి మరియు శవ యాత్ర జరగడానికి నీ అనుచిత వ్యాఖ్యలకు నిదర్శనం .

మరి ముఖ్య విషయం మీడియా ద్వారా పోలీసులకు హెచ్చరించినది ఏమనగా

– చట్టాలు మీకెంతో తెలుసో మాకు కూడా అంతా తెలుసు

– పోలీస్ స్టేషన్లో సామాన్య ప్రజలు పోతే మీరు ఏ పార్టీని అడుగుతున్నారు అవినీతి పెరిగింది. పోలీస్ అధికారులు కార్యకర్తలను హింస పెడుతున్నారు ,సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే కూడా కేసులు , వార్నింగులు,

– ఇవాళ రంగయ్య చెరువు ముంపు బాధితులకు సంబంధించినటువంటి రైతులకు ఆ గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుంది..

– కేసులు పెడతావా దమ్ముంటే నామీద కేసు పెట్టండి రిజర్వాయర్ కడదామంటే వాళ్ల ఇల్లు, పంట పొలాలు మునుగుతాయి , వాళ్లు ఆందోళన చేస్తే కేసులు పెడతారా.?

అన్ని నిరసనలకు నేనే బాధ్యున్ని ప్రజల భూములను ముంచి అవసరం లేనటువంటి ఎమ్మెల్యే స్వార్థ రాజకీయ కాంట్రాక్టు కోసం తెర మీదికి తెచ్చే రిజర్వాయర్ వ్యతిరేకంగా జరిగే ప్రతి పోరాటానికి నేనే బాధ్యున్ని.

– నా మండల నాయకులే బాధ్యులు.. దమ్ముంటే మా మీద పెట్టండి కేసులు. నాకు సంబంధం లేని విషయంలో నా పేరు వాడి నా పేరు మీద ప్రెస్ మీట్ పెట్టి ఒక ఎమ్మెల్యేగా ఉంటూ నా మాటలు నమ్మితే రైతులకు చెప్పుదెబ్బలైతయు అనడం ఇదేనా ప్రజా పాలన.

– రైతుల చెప్పులు గట్టిగా ఉంటాయి. జాగ్రత్తని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాను.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిఎసిఎస్ చైర్మన్ మండల క్లస్టర్ బాధ్యులు మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు పాల్గొన్నారు

# ఇంటింటి సర్వే వైద్య శిబిరాలు



**అక్షర విజేత వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండలం లోని జిల్లా అధికారులు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే వైద్య శిబిరాలు పల్లె దవాఖాన వైద్య అధికారి గ్యానస ఆధ్వర్యంలో మురుమూరులో

ఇంటింటి సర్వే కాలనీలో అంగన్వాడి సెంటర్ లో వైద్య సిబ్బంది నిర్వహించడం జరిగింది.వైద్యాధికారి మహేంద్ర ఆధ్వర్యంలో జంగాలపల్లి, పెనుగోలు కాలనీ గ్రామాలలో ఇంటింటా సర్వే బాలింతలను పరీక్షించుట, షుగర్ పేషెంట్లను గుర్తించి వారిని ఆరోగ్య కేంద్రానికి పంపించడం జరిగింది.సబ్ సెంటర్లో ఉన్న గ్రామాలలో వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలతో గ్రామాలలో సర్వేలు వైద్య శిబిరాలు నిర్వర్తించాలని జిల్లా అధికారులు ఆదేశించడం జరిగింది.పరీక్షించుకున్న వారు 135, గర్భవతులు 9,బాలింతలు 4,మధుమేహం,రక్త పోటు ఉన్నవారికి నెలసరి మందులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్ చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్,ఏఎన్ఎం సత్య నాగవేణి,ఛాయిదేవి, కన్యాకుమారి,లలిత కుమారి, రాజేశ్వరి,ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# వినాయకచవితిపండుగనుశాంతియుతంగా జరుపుకోవాలని తొగుట సిఐ షేక్ లతీఫ్




**అక్షర విజేత కుకునూర్ పల్లి /** వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, దీనికి అన్ని వర్గాల వారు సహకరించాలని తోగుట సీఐ షెక్ లతీఫ్ కోరారు. మంగళవారం కుకునూర్ పల్లి మండల కేంద్రం లోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాల్ లో కుకునూర్ పల్లి ఎస్ ఐ పి శ్రీనివాస్ తో కలసి వినాయక మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ(పీస్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే ప్రతి విగ్రహాన్ని తెలంగాణ పోలీస్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఎన్ని విగ్రహాలు ఏర్పాటు చేశారనేది స్పష్టత వస్తే దానికి అనుగుణంగా బందోబస్తు ఏర్పాటు చేయవచ్చన్నారు. మండపాల్లో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కుకునూర్ పల్లి తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి, ఎలక్రికీటకల్ ఎ ఈ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలుర రెసిడెన్షియల్ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ఎం. మను చౌదరి




**అక్షర విజేత సిద్దిపేట** జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మంగళవారం దౌల్తాబాద్ మండలంలోని లింగరాజుపేటలో గల మహాత్మజ్యోతిబాపూలే బిసి బాలుర రెసిడెన్షియల్ విద్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డార్మెటరీని పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న అధిక వర్షాలతో వాటర్ లీక్ అవుతున్న డార్మెటరీని చూపించారు. ఈ కార్యక్రమంలో 10 వ తరగతి లో విద్యార్థులతో మాట్లాడి టీచర్స్ ఎలా పాఠాలు చెబుతున్నారు, సబ్జెక్ట్స్ అర్థమవుతున్నాయా అని అడిగి ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే ఉపాధ్యాయులను అడిగి తీర్చుకోవాలని అన్నారు. పాఠశాలకు కావలసిన అదనపు బెంచీలు, సైన్స్ లాబ్, లైబ్రరీ ఫర్నిచర్, క్రీడా సామాగ్రి తో పాటు ఇతర అన్ని సౌకర్యాలను సమకూరుస్తామని విద్యార్థులు అందరూ శ్రద్ధగా చదివి పదో తరగతిలో 10/10 జిపి సాధించాలని క్రీడలు ఇతర అన్ని కాంపిటీషన్లలో తప్పకుండా పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణగా చదివి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు పంపిస్తామని డార్మెటరీ రూఫ్ లీకింగ్ మరియు ఇతర సమస్యలను వారికి చూపించాలని ఇంజనీర్ల ఎస్టిమేట్స్ ప్రకారం పనులు చేపట్టడం జరుగుతుందని ప్రిన్సిపాల్ కు తెలిపారు.

# ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**అక్షర విజేత, మరికల్/ధన్వాడ:** నారాయణ పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు నారాయణ పేట జిల్లా ధన్వాడ పట్టణంలో ప్రజలకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని మొదలగు సామాజిక విషయాలపై ప్రజలకు ధన్వాడ పోలీసుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీని అదనుగా చూసుకొని కొంత మంది సైబర్ నేరగాళ్లు ప్రజలకు వివిధ బ్యాంకుల లోగోలను వాట్సాప్ లో చేస్తూ వివరాలు అడుగుతున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సెల్ ఫోన్ లో ఎలాంటి లింక్స్ వచ్చిన ఓపెన్ చేయరాదని బ్యాంకు రుణామాఫీ కి సంబంధించి ఎలాంటి విషయాలు తెలుసుకోవాలన్న డైరెక్ట్ గా బ్యాంకుకు వెళ్లి కనుకోవాలని సూచించారు. బ్యాంకుకు సంబంధించిన వివరాలను అపరిచిత వ్యక్తులు కాల్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లో వారికి సమాచారం ఇవ్వరాదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. యువత మత్తు పదార్థాలు అయినా గంజాయి, డ్రగ్స్, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని,రాష్ డ్రైవింగ్ చేయరాదని,మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ తిరుపతి, వెంకటరమణ, తిరుపతి రెడ్డి, ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తీర్చాలని గ్రామపంచాయతీలో ఖాళీ బిందెలతో నిరసన

**- గ్రామంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరిస్తాం-ఎంపిఓ అబ్బా గౌడ్**




**అక్షర విజేత, జుక్కల్ ప్రతినిధి.** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని 4,5 వార్డులలో గత కొన్ని నెలలుగా నీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీవాసులు పేర్కొన్నారు. ఎన్నిసార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోలేద న్నారు.దీంతో విసుకు చెందిన కాలనీవాసులు, మహిళలు మంగళవారం ఖాళీ బిందెలతో గ్రామపంచాయతీ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. నీటి సమస్య తీరుస్తేనే ఇక్కడి నుండి వెళ్తామని, లేదంటే ఇక్కడే కూర్చొని నిరసన వ్యక్తం చేస్తామన్నారు.

ఈ విషయం తెలుసుకున్న మండల పరిషత్ అధికారి అబ్బా గౌడ్ పంచాయతీకి చేరుకొని నిరసన తెలుపుతున్న కాలనీవాసులకు నీటి సమస్య తీర్చుతానని హామీ ఇవ్వడంతో నిరసన విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పొలం గట్టు వివాదం పాత కక్షలతో విలేకరిపై దాడి

**-కౌడిపల్లి మండలం నాగుసానిపల్లి గ్రామంలో ఘటన**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్న పోలీసులు**




**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండలంలోని నాగుసాని పల్లి గ్రామంలో పొలం గట్టు వివాదం ఓ విలేకరిపై పాత కక్షలతో దాడి చేసిన ఘటన చోటు చోటుచేసుకుంది.

కౌడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నాగు సానిపల్లి గ్రామానికి చెందిన అల్మాయపేట సత్యనారాయణ (45) విలేకరి వ్యవసాయ వ్యవసాయ పొలం వద్ద అదే గ్రామానికి చెందిన అల్మాయపేట రాములు, అల్మాయపేట కృష్ణ, అల్మాయపేట వినయ్ ల పొలాలు పక్కపక్కనే ఉన్నాయని, వీరిరువురికి చెందిన పొలం గట్టు నుంచి కాకుండా అవతలి పొలం కు చెందిన ముగ్గురు వ్యక్తులు శనివారం నాడు కూలిలతో సత్యనారాయణ పొలంలో రాత్రి కడీలు పాతున్నారని, అయితే నా పొలంలో నుంచి ఎందుకు పాతుతున్నారు కడీలు అని సత్యనారాయణ ప్రశ్నించడంతో ముగ్గురు వ్యక్తులు అలమయ్యపేట రాములు, అల్మాయపేట కృష్ణ, అల్మాయిపేట వినయ్ పచ్చి బూతు మాటలు తిడుతూ కర్రలతో సత్యనారాయణ పై దాడి చేశారని తెలిపారు. బాధితుడు సత్యనారాయణ అదేరోజు వచ్చి కౌడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని కౌడిపల్లి ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు.

# అమీన్ పూర్ అక్రమ నిర్మాణల కూల్చివేతలు



**అక్షర విజేత పటాన్చెరు** :అమీన్ పూర్ మండలంలోని పలు చోట్ల హైడ్రా, రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. మండలంలోని

ఐలాపూర్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 119 భూమి కోర్టు పరిధిలో ఉండగా కొందరు వెంచర్ చేసి ప్లాట్లు చేస్తున్నారని ఫిర్యాదులు అందుకున్న హైడ్రా అధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు పోలీసు బందోబస్తు నడుమ ప్లాట్లతో పాటు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అనంతరం అమీన్ పూర్ లోని సర్వే నంబర్ 462 లోని ప్రభుత్వ భూమిలో ఫ్యూజియన్ ప్రైవేటు స్కూల్ లో హైడ్రా సహకారంతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 15 గుంటల్లో నిర్మించిన స్కూల్ గేటు, రూమ్స్, స్టేడియాన్ని జేసీబీలతో పోలీసు బందోబస్తు నడుమ తహశీల్దార్ రాధా, హైడ్రా అధికారులు దగ్గరుండి కూల్చివేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తహశీల్దార్ రాధా తెలిపారు.

# వరద బాధిత ప్రయాణికులకు భోజనం ఏర్పాట్లు.

**- సెల్ షాప్ యజమాని ఫిరోజ్ కు పలువురి ప్రశంసలు.**





**అక్షర విజేత వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో టేకులగూడెం వద్ద అంతర్రాష్ట్ర జాతీయ రహదారి వరద నీటితో స్తంభించి పొఇంది. రాకపోకలకు అంతరాయం వాటిల్లింది.భారీ నీటి ప్రవాహంతో కనీసం నడవడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఈ మేరకు జాతీయ రహదారిపై ప్రభుత్వ అధికారులు రాకపోకలు నిలిపి వేసారు. అధికారులు రహదారిపై రాకపోకలు నిలిపివేస్తూ భారీకేట్లు ఏర్పడి చేశారు. రహదారికి ఇరువైపులా వందలాది వాహనాలు ప్రయాణికులు తో నిలిచిపోయాయి. వారికి మంచి నీళ్లు, ఆహారం లేక అల్లాడుతుండగా, పిల్లలు, వృద్దులు,మహిళలు షేషెంట్లు , వాహన చోదకులు పడే బాధలు వర్ణిణాతీతం. వారి బాధలను చూసి చలించి పోయిన మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో ఏ టు, జెడ్. అనే పేరుతో మొబైల్ షాప్ ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారంతో కుటుంబాన్ని పోషించుకుంటున్న, ఫిరోజ్ స్వచ్ఛందంగా ప్రయాణికులకు ఆహారం భోజనం అందించాలని ముందుకు వచ్చారు.. హైదరాబాద్ నుండి భూపాల్ పట్నం వెళ్తున్న సుమారు 70 మంది.ప్రయాణికులు సోమవారం అర్ధరాత్రి నుండి టేకులగూడెం అంతర్రాష్ట్ర రహదారి నీటమునగటంతో, ప్రయాణికులు ఆకలితో మంచినీళ్ళు ఆహారం లేక అలమటించారు. స్థానికుల సమాచారం మేరకు, వారికి మంగళవారం స్వచ్ఛందంగా భోజనం ఇతర సదుపాయాలను కల్పించారు. ఏ టు జెడ్ మొబైల్ షాప్ యజమాని ఫిరోజ్ సేవాదృక్పధానికి ప్రయాణికులు అభినందనలు తెలియజేశారు. రహదారి వరదనీటితో ముంచేసుకోవడంతో రాకపోకలు లేక వాహనాలను నిలిచిపోయిన సుమారు 70 మంది ప్రయాణికులు డ్రైవర్లకు మంచినీళ్లు భోజనం అందించి మానవతా దృక్పథాన్ని చాటిన ఏ టు జెడ్ మొబైల్ షాప్ నిర్వాహకులు ఫిరోజ్ ను పలువురు అభినందించారు. ఆపద సమయంలో తన వంతు బాధ్యతగా, మానవతావాదంతో సహాయ సహకారాలు అందించడం, ప్రతి ఒక్కరి బాధ్యత ని దానికి నిదర్శనమే వరద బాధిత ప్రయాణికులకు ఆహారం అందించి, తన సేవా దృక్పథాన్ని సమాజానికి తెలియపరచిన, ఏ టు జెడ్ మొబైల్ షాప్ యజమాని ఫిరోజ్ ను పలువురు అభినందనలు తెలిపారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలి



**అక్షర విజేత కొండపాక** జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదేశానుసారం డాక్టర్ పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనల మేరకు డాక్టర్ ఆనంద్ POMHN కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న మందుల నిర్వహణను పరిశీలించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆశా డే లో పాల్గొని సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం వర్షాకాలంలో ఉంటుంది .కాబట్టి ప్రతిరోజు డ్రై డే ను పాటిస్తూ గ్రామంలోని ఇంటి పరిసరాల్లోనీ నీటి నిలువ ఉన్న పాత్రలను తొలగించి దోమల వృద్ధిని నివారించాలని, ఈ వర్షాకాలంలో నీరు కలుషితం కావడం వలన టైఫాయిడ్ ,డయేరియా వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది కాబట్టి పరిశుభ్రమైన నీటిని ప్రజలు వాడేట్లు పరిసరాల పరిశుభ్రత పైన ప్రజలకు అవగాహన కలిగించాలనితెలియజేశారు .

ఆశ కార్యకర్తలు ,ఆరోగ్య కార్యకర్తలు ప్రతిరోజు ఫీవర్ సర్వే నిర్వహిస్తూ జ్వరపీడుతులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి చికిత్స అందించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న అన్ని స్కూల్స్ ను ,రెసిడెన్షియల్ హాస్టల్స్ సందర్శించాలని ముఖ్యంగా వంట గదిలో నిల్వ ఉన్న ఆహార పదార్థాలను, వంట పాత్రల శుభ్రత గురించి, వండిన ఆహార పదార్థాల పైన ఈగలు ,దోమలు వాలకుండా మూతలు ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలని, వైద్య శిబిరాలు నిర్వహించి పిల్లలందరినీ స్క్రీనింగ్ చేసి చికిత్స అందించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో డిప్యూటీ డిఎం & హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# టీచర్ గా మారిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



**అక్షర విజేత సిద్దిపేట** జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి కాసేపు టీచరుగా మారి కేజీబీవీ విద్యార్థులకు పాఠాలు బోధించారు.జిల్లా కలెక్టర్ మంగళవారం దుబ్బాక మండల కేంద్రంలో కేజీబీవీ ని సందర్శించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ స్వాతి అధిక వర్షాలతో కురుస్తున్న డార్మెటరీని, అసంపూర్తిగా ఉన్న కాంపౌండ్ వాల్ ను జిల్లా కలెక్టర్ కు చూపించారు. ఈ సందర్భంగా అధిక వర్షాలతో కురుస్తున్న డార్మటరీ ఉరవకుండా రిపేర్ చేయాలని ఈఈడబ్ల్యూ ఐడిసి ఇఇ ని ఫోన్ ద్వారా ఆదేశించారు.

అదేవిధంగా 67 లక్షల రూపాయలతో రెండు అదనపు డార్మెటరీ రూమ్స్, విద్యుత్, ప్లంబింగ్ వర్క్స్, టాయిలెట్స్ నిర్మాణం కోసం టెండర్స్ పిలవడం జరిగిందని త్వరలోనే ఆ పనులు పూర్తి చేస్తామని అన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఉన్న భూ సమస్యను పరిష్కరించాలని తాసిల్దార్ వెంకటరెడ్డిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో 10 వ తరగతి లో విద్యార్థులకు గణిత శాస్త్రంను సులభంగా నేర్చుకోవడం పై కాసేపు మెలకులను నేర్పారు. క్రమశిక్షణగా చదివి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ను విజిట్ చేసి డార్మెటరీ మరియు స్కూల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విమల రెడ్డి డార్మెటరీ లో అసంపూర్తిగా నిర్మాణం పూర్తయిన అదనపు డార్మటరీ రూములను పూర్తి చేయాలని, అదనపు క్లాస్ రూమ్లు, మరుగుదొడ్లు నిర్మించాలని కలెక్టర్ ను కోరగా ఇంజనీరింగ్ అధికారులను పంపించి ఎస్టిమేట్ వేసి వాటి నిర్మాణాన్ని చర్యలు తీసుకుంటానని అన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతూ సందేహాలను నివృత్తి చేసుకుంటూ అన్ని సబ్జెక్టులలో మంచిగా చదవాలని, అన్ని కాంపిటీషన్లో తప్పనిసరిగా పాల్గొనాలని, విద్యాలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఇదే ఆవరణలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ హాస్టల్ భవనంలో ఉన్న సమస్యలను ఇంజనీరింగ్ శాఖ ద్వారా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లా కలెక్టర్ వెంట తాసిల్దార్ వెంకట్ రెడ్డి, ఎంఇఓ ప్రభుదాస్, ఎంపీడీవో, ఎంపీఓ తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల కారణంగా తెలంగాణ -ఛత్తీస్గఢ్ రాష్ట్రాలకు నిలిచిన రాకపోకలు

**అక్షర విజేత వాజే డు** తెలంగాణలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతు న్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ-ఛత్తీస్గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు జిల్లా వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామం వద్ద హైదరాబాద్ టూ భూపాలపట్నం 163 జాతీయ రహదారి పైకి గోదావరి వరద భారీగా చేరింది. దీంతో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఇరు రాష్ట్రాలకు రాకపోకలను నిలిపివేశారు.



# అక్రమ రవాణా చేస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యం ను పట్టుకున్న పోలీసులు



అక్షర విజేత సిద్దిపేట చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చేర్యాల పట్టణ శివారులో మాలోత్ జితేందర్ తండ్రి శకర్ వయస్సు 39 సంవత్సరాలు, నివాసం పుట్టగూడెం, మండలం రాజుపేట్, అతను తన యొక్క ఆటో నెంబర్ టీఎస్30టి-2636 గల దానిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు చేర్యాల పోలీసులు వెళ్లి కలిసి పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# నీటి ప్రవాహం ఉన్నచోట ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

### పంట నష్టం జరిగిన రైతులకు ఆదుకుంటాం



అక్షర విజేత జుక్కల్ ప్రతినిధి గత రెండు మూడు రోజుల కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, చెరువుల దగ్గర నీటి ప్రవాహం ఎక్కువైంది. దీంతో నీటి ప్రభావం ఉన్నచోట గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన గోజేగావ్ గ్రామం వద్ద లెండి వాగును పరిశీలించారు. వాగు వద్ద నీటి ప్రవాహం ఎక్కువ ఉండడంతో ప్రజలు గ్రామస్తులు వాగు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షం,నీటి ప్రవాహం తగ్గేంతవరకు రైతులు, ప్రజలు బయటకి రావద్దన్నారు. పంట నష్టం జరిగిన రైతులకు, ప్రభుత్వంతో మాట్లాడి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ తహసిల్దార్ ముజీబ్, ఎంపీడీవో రాణి, ఎంపీఓ నర్సయ్య, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ల రాగి చోరి కి పాల్పడిన దొంగలను పట్టుకున్న పోలీసులు

-నర్సింగ్ రావు పల్లి చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పట్టుకున్న పోలీసులు

-అరెస్ట్ చేసి రిమాండ్ కు ఎస్పి సింధు శర్మ



అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధి లో సోమవారం నాడు ఎస్సై ,తమ సిబ్బంది తో నర్సింగ్ రావ్ పల్లి చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేస్తూ ఉండగా అయిదుగురు నేరస్తులు ఊబిడీ లింగమయ్య నాని చిత్తారి రమేష్ తురపాటి యేసు దాసరి రాజు తురపాటి అంబయ్య అందరూ ముస్లాపూర్ గ్రామస్తులు, అల్లదుర్గ్ మండలం, మెదక్ జిల్లా నివాసులు పట్టు పడగా, వారిని విచారించగా పైన తెలిపిన అయిదు గురు , వారితో పాటు ఇంకా ఇద్దరు కడమంచి పాపయ్య పప్పెడు డొక్కా పొచయ్య వీరు అందరూ కలిసి మెదక్ కామారెడ్డి జిల్లాలో కల ఎనిమిది పోలీస్ స్టేషన్ పరిధిలో 35 కేసులలో గల 59 ట్రాన్స్ ఫార్మర్ ల నుండి దాదాపు 6 క్వింటాళ్ల కాపర్ వైర్ ను దీని విలువ అందాజ 6 లక్షలు దొంగలించి అందులో కొంత కాపర్ ను సోమవారంనాడు వార టీవీ ఎక్సెల్ వాహనంపై తమ గ్రామం ముస్లాపూర్ నుండి దెగ్లూర్ కి అట్టి రాగి వైర్ ను వాటిని అమ్మడానికి వెళ్ళు చుండగా మార్గ మధ్యలో నర్సింగ్ రావ్ పల్లి చౌరస్తా లో వాహనాలు తనిఖీ చేస్తున్న నిజాం సాగర్ ఎస్సై, సిబ్బంది కి దొరకగా, వారిని విచారించగా వారు చేసిన నేరంను ఒప్పుకొనగా, వారిని ఈ రోజు రిమాండ్ కి పంపడం జరిగినది. పాపయ్య ఒక హత్య కేసు లో జైలులో ఉన్నారు., పోచయ్య ఆచూకీ దొరకలేదు, ఇట్టి కేసును ఛేదించిన బాన్సువాడ రూరల్ సి ఐ సత్యనారాయణ గౌడ్ ,నిజాంసాగర్ ఎస్సై సుధాకర్ , సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్ లు వసి, శ్యామ్, రఘు, సంగమేశ్వర్, రాజు, బాలాజీ కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ అభినందించినారు.



# డెంగ్యూ నియంత్రణకు స్ప్రే చేయిస్తున్న వైద్య సిబ్బంది



అక్షర విజేత పిట్లం. డెంగీ పాజిటివ్ వచ్చిన పేషెంట్ ఇంటి చుట్టూ డెంగీ నియంత్రణ కోసం ముందు జాగ్రత్తగా మందు స్ప్రేచేయించిన వైద్య సిబ్బంది వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లా పిట్లం మండల సిహెచ్ సి పరిధిలోని చిన్న కొడప్ గల్ గ్రామంలో డెంగీ పాజిటివ్ కేస్ వచ్చిన పేషంట్ ఇంటి వద్ద పిట్లం వైద్య సిబ్బంది ముందు జాగ్రత్తగా ఎవరికి వ్యాపించకుండా స్ప్రే చేస్తున్న వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి చుట్టుపక్కల చెత్త చెదరం గుంతలలో నీళ్లు లేకుండా కుళాయిల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ వేసుకొని శుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేశారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి



అక్షర విజేత సిద్దిపేట బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులో బోయిన్పల్లి చంద్రరావు ఫామ్ హౌస్ లో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, బెజ్జంకి పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేయగా 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 34,090/- వేల రూపాయలు, 89మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు,

బెజ్జంకి పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణా లలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడు తున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో చెరువులను, వంతెనలను సందర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



అక్షర విజేత, రాయికల్: గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మండలంలోని పలు చెరువులను రహదారుల వంతెనలను సందర్శించారు.

రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువును, వరద ఉధృతి తో చెడిపోయిన ఆయా చెరువు తూములను, మత్తడిలను పరిశీలించి,సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చరవాణిద్వారామాట్లాడుతూ భవిష్యత్తులో తూములు, మత్తల్లు కొట్టుకుపోకుండా, పటిష్టంగా ఉండేటట్టు చూడాలని, ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలని, తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట రాయికల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ అధికారులతో మాట్లాడుతూ, భవిష్యత్ లో ఇలాంటి పరిస్థితి రాకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం రాయికల్ మండలంలోని బోర్నపల్లి గోదావరి నది వరద ప్రవాహాన్ని, వంతెనను పరిశీలించారు. ఎమ్మెల్సీ వెంట కాంగ్రెస్ మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com